# గురుకుల్లాలో 12,000 పోస్టులు.. ఈ నెలలోనే నోటిఫికేషన్లు!

TS: గురుకులాల్లో 12వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు గురుకుల విద్యాసంస్థల నియామకాల బోర్డు సిద్ధమవుతోంది. డిసెంబర్ మూడో వారంలోగా నోటిఫికేషన్లు విడుదల కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. గురుకులాల్లో 9036 పోస్టులకు గతంలోనే అనుమతులు రాగా, మరో 3వేల ఉద్యోగాలకు ఆర్థికశాఖ ఆమోదం రావాల్సి ఉంది. ఒకేసారి 12,000 పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వాలని భావిస్తున్నారు. వీటిలో TGT, PGT పోస్టులే ఎక్కువగా ఉన్నాయి.